నిందితుడు రేవంత్ కనుసన్నల్లో పోలీసులు

- ఓటుకు నోటు కేసును భోపాల్‌కు బదిలీ చేయండి
- బీఆర్ఎస్ నేతల పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదన

ఢిల్లీ, జూలై 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ముఖ్యమంత్రే నిందితుడిగా ఉన్నందున, ఆయన కనుసన్నల్లోనే పోలీసు వ్యవస్థ పనిచేస్తున్నందున ఓటుకు నోటు కేసు విచారణను హైదరాబాద్ నుంచి భోపాల్ కోర్టుకు బదిలీచేయాలని బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై వారి తరపు న్యాయవాది సుప్రీంకోర్టులో వాదించారు. 'నిందితుడే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాధికార పదవిలో ఉన్నారు. నిందితుడి ఆధీనంలోనే కేసు దర్యాప్తు చేసే పోలీసు వ్యవస్థ పనిచేస్తున్నది. నిందితుడిపై తీవ్ర నేరాభియోగాలకు వీడియో సాక్ష్యాలు ఉన్నాయి. ఇలాంటి కీలక కేసులో నిందితుడిపై అభియోగాలు కోర్టులో నిలబడాలంటే.. ఓటుకు నోటు కేసు విచారణను హైదరాబాద్ నుంచి భోపాల్‌కు మార్చాలి' అని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు మహమూద్ అలీ, జగదీశ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఈ ఏడాది జనవరి 31న సుప్రీంకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ కాపీ గత రాత్రే అందిందని, దానిపై తమ వాదనలతో కూడిన రీజాయిండర్ దాఖలుచేయడానికి రెండు వారాల సమయం కావాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. ఓటుకు నోటు కేసులో నిందితుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సీఎంగా ఉన్నారని, పోలీసులు సీఎం ఆదేశాల మేరకే పనిచేస్తారని, ఈ కేసులో కీలక ఆధారాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నదని అనుమానం వ్యక్తంచేశారు. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున కేసు విచారణను హైదరాబాద్ నుంచి భోపాల్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. దేశంలోని ఉన్నతస్థాయిలోని వ్యక్తులపై అభియోగాలు విచారణ చేయాలంటే ఆ కేసులను పొరుగు స్టాన్‌కో, శ్రీలంకకో బదిలీ చేయాలా? అని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఉన్నత స్థాయిలోని వ్యక్తులు కోర్టులను ప్రభావితం చేయగలరా? అని ప్రశ్నించింది. గతంలో జయలలిత కేసును తమిళనాడు నుంచి బెంగళూరుకు బదిలీచేసిన సందర్భాలు ఉన్నాయని, ఇతర పలు కేసుల్లో కూడా సుప్రీంకోర్టు కేసును బదిలీ చేసిందని న్యాయవాది గుర్తుచేశారు. కోర్టులను ప్రభావితం చేస్తారని కాదని, కేసులో కీలక ఆధారాలు సమర్పించాల్సిన పోలీసులు సీఎం కనుసన్నల్లోనే పని చేస్తారని, దీనికితోడు సీఎంగా ఉన్న వ్యక్తి నిందితుడిగా ఉన్నప్పుడు సాక్షులు ధైర్యంగా ముందుకు రాలేరని జవాబు చెప్పారు. ప్రభుత్వ కౌంటర్‌పై రెండు వారాల్లో రిజాయిండర్ దాఖలుచేయాలని పిటిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది. కేసును భోపాల్‌కు బదిలీచేయాలనే ప్రధాన అంశంపై ధర్మాసనం పూర్తి విచారణ తర్వాత తగిన ఉత్తర్వులు జారీ చేయనున్నది.

నిందితుడే ప్రభుత్వ నిర్ణయాధికారి

'తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో తనపై 88 కేసులు ఉన్నట్టు రేవంత్‌రెడ్డి స్వయంగా ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పోలీస్ అధికారులను బెదిరించారు. ఓటుకు నోటు క్రిమినల్ కేసులో ప్రధాన నిందితుడు రేవంత్ ఇప్పుడు సీఎం అయ్యారు. సాక్షులు కేసు విచారణ సజావుగా జరిగేందుకు సహకరించరు. ఈ కేసులో అనేక కీలక సాక్ష్యాధారాలను పోలీసులు సేకరించారు. ఇవన్నీ కోర్టులో నిరూపణ అవ్వాలంటే కేసు విచారణ తెలంగాణ కోర్టును నుంచి భోపాల్ కోర్టుకు బదిలీచేయాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎంపీగా, ఎమ్మెల్యే స్థాయిలోనే రేవంత్‌రెడ్డి పోలీసులను బట్టలు ఊడదీస్తామంటూ బెదిరించారు. తిమ్మిరెక్కిందా..ఏమనుకుంటున్నారు.. అనే స్థాయిలో దూషణలకు దిగారు. అలాంటి రేవంత్‌రెడ్డి ఇప్పుడు సీఎంగా ఉన్నందున ఓటుకు నోటు కేసులో దోషులు ఎవరో తేలాలంటే కేసును భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలి. రేవంత్‌రెడ్డి దగ్గరే హోంశాఖ కూడా ఉన్నది. పోలీసులు, ఏసీబీ, డెరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీ, ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు, ఫారెన్సిక్ వంటివి హోంశాఖలో అంతర్భాగం. ఇలాంటి పరిస్థితుల్లో నిందితుడిగా ఉన్న రేవంత్‌రెడ్డిపై కీలక అభియోగాలు నిరూపణ కావాలంటే.. భోపాల్‌లోని డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టుకు ఓటుకు నోటు కేసును బదిలీ చేయాలి' అని పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్‌లో సుప్రీంకోర్టును కోరారు.

డ్రగ్స్ నివారణకు వ్యూహాత్మక ప్రణాళిక

పబ్‌లు, బార్లు, విద్యాసంస్థలపై ప్రత్యేక నిఘా • టీన్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డ్రగ్స్ నివారణే ధ్యేయమని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో(టీన్యాబ్) డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మాదకద్రవ్యాలకు హాట్‌స్పాట్‌గా ఉన్న పబ్‌లపై నిరంతరం దాడులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఆర్టిస్టీ, నోవాటెల్‌హెచ్‌ఐసీసీ, కేవ్ పబ్‌లలో టీన్యాబ్ సిబ్బంది, స్నిఫర్ డాగ్స్‌తో తనిఖీలు చేయించి డ్రగ్స్ విక్రయిస్తున్న, వినియోగిస్తున్న పలువురిని అరెస్టు చేసినట్టు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించేలా ప్రముఖ సెలబ్రెటీలతో అవగాహన ప్రచారాలను ప్రారంభించినట్టు వెల్లడించారు. సింబియాసిస్, గురునానక్, క్యులినరీ, చైతన్యభారతి, ఐఐఐటీ బాసర, జేఎన్టీయూ జోగిపేట, ఎన్ఐటీ తిరుచ్చి, ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో డ్రగ్స్‌తో పట్టుబడిన విద్యార్థులు, వైద్యులను అదుపులోకి తీసుకున్నట్టు వెల్లడించారు. టీన్యాబ్ చర్యలతో డ్రగ్ పెడ్లర్స్‌లో భయం పుట్టిందని, డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన ఎంతటివారినైనా వదిలే ప్రసక్తే లేదని సందీప్‌శాండిల్య హెచ్చరించారు.

ఎస్సీ వర్గీకరణపై కేంద్రానికి సీఎం లేఖ రాయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 22 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం వెంటనే అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎంపీలతో ఒత్తిడి తెచ్చేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనం కల్పించాలని కోరారు. రాష్ట్ర యువజన అధ్యక్షుడు పొట్ట పెంజర రమేశ్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రాజేశ్ కన్నా, విద్యార్థి నాయకులు ధర్మారపు శ్రీకాంత్, ఎల్.నాగరాజ్, బల్గర్ సందీప్, కొండ్రా కార్తీక్, కన్నూరి ఫణీంద్ర, బోడ మణి తదితరులు పాల్గొన్నారు.



జస్టిస్ సురేందర్‌ను సత్కరిస్తున్న క్రెడిట్ సొసైటీ కార్యవర్గం

తెలంగాణ, ఏపీ హైకోర్టు ఉద్యోగుల క్రెడిట్ సొసైటీ కొత్త కార్యవర్గం

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ, ఏపీ హైకోర్టు ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా జస్టిస్ కే సురేందర్ ఎన్నికయ్యారు. కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎస్ హరినాథ్, కార్యదర్శిగా హెచ్ ప్రద్యుమ్నకుమార్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అరుణ్‌కుమార్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు పలువురు ఎన్నికయ్యారు. వీరంతా జస్టిస్ సురేందర్‌ను కలిసి సత్కరించారు.

మూసీ కాదు.. మురికివాడలు చూడండి

సీఎం రేవంత్‌రెడ్డికి ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ సూచన

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 22: మూసీనది ప్రక్షాళన కోసం కోట్లు ఖర్చు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి నగరంలోని మురికివాడల అభివృద్ధి తక్షణ కర్తవ్యంగా ఉండాలని దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని 775 నోటిఫైడ్ మురికివాడల్లో 30లక్షలకు పైగా ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. చినుకు పడితే వారి జీవితాలు అతలాకుతలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మురికివాడల్లో నివసిస్తున్నది దళిత, ముస్లిం, బీసీ, అగ్రకుల పేదలేనని చెప్పారు. వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించాల్సిన ప్రభుత్వం దానిని పదిలేసిందని దుయ్యబట్టారు.

వనపర్తి కాంగ్రెస్‌లో ప్రొటోకాల్ రగడ

వనపర్తి టౌన్, జూలై 22 : వనపర్తి కాంగ్రెస్‌లో ప్రొటోకాల్ రగడ నెలకొన్నది. వనపర్తిలో మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గోపాల్‌పేట వరకు బస్సును ఏర్పాటు చేసేందుకు ఒప్పించారు. సోమవారం బస్సును ప్రారంభించేందుకు చిన్నారెడ్డి అనుచరులతో కలిసి కళాశాల ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. తనకు సమాచారం లేకుండా బస్సును ఎలా ప్రారంభిస్తారంటూ ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులను ఫోన్‌లో నిలదీశారు. దీంతో బస్సు ప్రారంభాన్ని త్వరలో చేపడుతామని అధికారులు నచ్చజెప్పడంతో అందరూ వెళ్లిపోయారు.

కుక్కకాట్లపై అవగాహన కల్పించాలి

జీహెచ్ఎంసీ, వెటర్నరీ, బ్లూక్రాస్ ప్రతినిధులతో దాన కిశోర్ సమీక్ష

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పరిధిలో కుక్కకాట్లపై ప్రజలకు అవగాహన కల్పించి దాడులను నియంత్రించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ సూచించారు. సోమవారం సచివాలయంలో జీహెచ్ఎంసీ, వెటర్నరీ, బ్లూక్రాస్, ఇతర జంతు సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి కుక్కల బెడదపై చర్చించారు. ప్రభుత్వశాఖల ఉన్నతాధికారులు, బ్లూక్రాస్ సభ్యులతో అపెక్స్ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ.. నగరంలో వీధి కుక్కల సర్వేతోపాటు స్టెరిలైజేషన్, యాంటీరేబిస్ వ్యాక్సిన్ డ్రైవ్ చేపడతామని తెలిపారు. సమావేశంలో డీసీఎంఏ వీపీ గౌతం, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, అమల, వెటర్నరీ కళాశాల వైద్యులు పాల్గొన్నారు.

దవాఖానల్లో వసతుల లేమి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, జూలై 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో చాలా కాలం నుంచి వైద్య సిబ్బంది నియామకాలను చేపట్టకపోవడం, మౌలిక వసతులను మెరుగుపర్చకపోవడంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రభుత్వ దవాఖానల్లో సిబ్బంది నియామకాలను చేపట్టకపోవడం, కనీస సదుపాయాలను కల్పించకపోవడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్ కుమార్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది.

2వ వారం
భారతీయుడు II
ZERO TOLERANCE
సుదర్శన్ టికెట్ ధర 175/-, 110/-, 55/-
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.45
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.55,3.25,7.15
ఏపీఫ్లానెట్ - కొంపల్లి 1.15,7.25,10.35
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10,10.40
ఏపీఫ్లేస్ట్రర్ - ఉప్పల్ 1.10,4.25,7.20,10.35
ఏషియన్‌రాథిక - కాప్రా 1.30,7.40
జెపి - చందానగర్ 1.15,4.20,7.25,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30
సినీమూర్తి - ఆర్.సి.పురం 1.30,4.15,7.40,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.15,7.25,10.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.50,7.40PM
ఎఎఎ - అమీర్‌పేట్ 3.50,7.15,10.10
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.25PM
PVR పింట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,11.00PM
PVR నెక్ట్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.20,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 2.45,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.55,10.50
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 12.30,10.40
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 4.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.20,10.45
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.20,10.45
PVR ఎస్2 - మల్లాపూర్ 12.